# Report

# On

# తెలుగు భాషా దినోత్సవం

# 29.08.2026

## తెలుగు విభాగం

## తెలుగు భాషా దినోత్సవం (29-08-2026)

## మీటింగ్ మినిట్స్



102

18.08.2026,
తణుకు.

స్థలం : తెలుగు విభాగం
అంశం : తెలుగు భాషా దినోత్సవం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు మరియు కార్యక్రమాల్లో ...
తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులకు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన మరియు ఆసక్తిని పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని తెలుగు విభాగ సమావేశంలో చర్చించబడ్డమైనది.

నిర్ణయములు:

1. తెలుగు భాషా దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించబడ్డమైనది.
2. కార్యక్రమానికి డి.ఆర్.జి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేస్తున్న డా. ... గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించేలా చేయాలని నిర్ణయించబడమైనది.
3. ముఖ్య అతిథి ప్రసంగంలో తెలుగు భాష ప్రాధాన్యత, తెలుగు సాహిత్య వైభవం, ఆధునిక కాలంలో తెలుగు భాష ఎదుర్కొంటున్న సవాళ్లు, యువతలో తెలుగు భాష పట్ల ఆసక్తి పెంపొందించాల్సిన అవసరం వంటి అంశాలను ప్రస్తావించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని నిర్ణయించబడమైనది.
4. విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించాలని నిర్ణయించబడమైనది.
5. వ్యాసరచన పోటీ అంశంగా – 'కృత్రిమ మేధస్సు (AI) యుగంలో తెలుగు భాష భవిష్యత్తు' ... వక్తృత్వ రచన పోటీ అంశంగా – "సోషల్ మీడియా తెలుగు భాషకు వరమా? శాపమా?" అనే అంశం నిర్ణయించబడమైనది.
6. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు అందజేయాలని నిర్ణయించబడమైనది.

తీర్మానం:
తెలుగు భాషా దినోత్సవాన్ని విద్యార్థులలో తెలుగు భాష పట్ల అభిమానం, గౌరవం మరియు బాధ్యతను పెంపొందించే విధంగా అర్థవంతంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించబడమైనది.

సంతకాలు :-
1. డా. కె. కనకమహాలక్ష్మి – D.K.M. Lakshmi
2. శ్రీమతి B.S.L. పద్మశ్రీ – B.S.L. Padma Sri

PRINCIPAL
S.C.I.M. GOVT. COLLEGE (A)
TANUKU - 534211
West Godavari District
Andhra Pradesh
19/8/26

**తెలుగు విభాగం**

## ప్రిన్సిపాల్ గారి అనుమతి కోసం అభ్యర్ధన పత్రం

**Permission Letter**

19/08/2026,
Tanuku.

**To**

The Principal,
S.C.I.M. Government College (A),
Tanuku.

**Subject: Request for permission to invite Dr. Sunkara Gopalaiah as Chief Guest for Telugu Language Day – Reg.**

**Respected Sir,**

I respectfully submit that, on the occasion of Telugu Language Day, we propose to organize a special programme in our college to highlight the importance of the Telugu language and literature.

On this occasion, we would like to invite Dr. Sunkara Gopalaiah, Lecturer in Telugu at DRG Government Degree College, as the Chief Guest to address our students and speak on the significance of the Telugu language, literature and its cultural importance.

Therefore, I kindly request you to accord permission to invite Dr. Sunkara Gopalaiah to our college as the Chief Guest and deliver a special address on the occasion of Telugu Language Day.

I shall be grateful for your kind permission.

**Yours faithfully,**

D.K.M. Lakshmi
Dr. D. Kanaka Mahalakshmi,
Lecturer in Telugu,
S.C.I.M. Government College (A),
Tanuku

Yes
19/8/26.
PRINCIPAL
S.C.I.M. GOVT. COLLEGE (A)
TANUKU - 534211
West Godavari District
Andhra Pradesh

# S.C.I.M. GOVERNMENT COLLEGE (A) TANUKU

Approved by the AICTE · Re-Accredited by NAAC with "A" Grade
West Godavari Dist., Andhra Pradesh
(Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram)

Dr. K. Srinivasa Rao, Ph.D.
PRINCIPAL

www .https://scimgdctanuku.ac.in
gdctanuku@gmail.com
Mobile : (+91) 9948121718

Dated: 19-08-2026.

To
The Principal,
DRG Government Degree College,

Respected Sir,

**Sub :** Invitation to Dr. Sunkara Gopalaiah, Lecturer in Telugu, as Chief Guest on the occasion of Telugu Language Day on 29/08/2026– Reg.

**Greetings from S.C.I.M. Government College (Autonomous), Tanuku.**

I am glad to inform you that our college is organizing a programme on the occasion of Telugu Language Day. As part of the celebrations, we have proposed to invite Dr. Sunkara Gopalaiah, Lecturer in Telugu, DRG Government Degree College, as the Chief Guest to address our students on the significance of the Telugu language, literature and its cultural importance.

In this regard, we kindly request you to permit Dr. Sunkara Gopalaiah to attend the programmeon 29/08/2026 at our college as the Chief Guest and deliver a special address to the students.

We shall be grateful for your kind cooperation and permission. We look forward to his gracious presence and valuable interaction with our students.

**Thanking you,**

KSRao 19/8/26
PRINCIPAL
S.C.I.M. GOVT. COLLEGE (A)
TANUKU - 534211
West Godavari District
Andhra Pradesh

# సర్క్యులర్

S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh. AISHE CODE-C-24205

## Circular

19/08/2026,

తణుకు.

**తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు**

కళాశాల విద్యార్థులందరికీ తెలియజేయునది ఏమనగా, ఆగష్టు 29వ తేదిన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో శనివారం అనగా 22-08-2026 న కళాశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించబడును.

**కార్యక్రమ వివరాలు:**

వ్యాసరచన అంశం: **"కృత్రిమ మేధస్సు (AI) యుగంలో తెలుగు భాష భవిష్యత్తు"**

వక్తృత్వ అంశం: **"సోషల్ మీడియా తెలుగు భాషకు వరమా? శాపమా?"**

- తేదీ, సమయం: 22.08.2026, మధ్యాహ్నం 2:00 గంటలకు
- వేదిక: B.A. తరగతి గది

పోటీలలో పాల్గొనదలచిన ఆసక్తిగల విద్యార్థులు తమ పేర్లను 20-08-2026 లోపు తెలుగు విభాగంలో నమోదు చేసుకోవలసిందిగా తెలియజేయడమైనది.

D.K.M. Lakshmi (signature)
**తెలుగు విభాగం**
**ఎస్.సి.ఐ.ఎం. ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర ),**
**తణుకు.**

(signature) 19/8/26
**కళాశాల ప్రిన్సిపాల్**
**ఎస్.సి.ఐ.ఎం. ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర),**
**తణుకు.**

| | I | II | III |
|---|---|---|---|
| BA | | K.Alay (signature) | (signature) |
| B. Com | | A. Hanny (signature) | T. Dedeepya |
| B. Sc | | (signature) | |
| BCA | | (signature) | |

# వ్యాసరచన పోటీ

**తేదీ: 22-08-2026**

**అంశం: "కృత్రిమ మేధస్సు (AI) యుగంలో తెలుగు భాష భవిష్యత్తు"**

**లక్ష్యాలు :**

- **కృత్రిమ మేధస్సు (AI) వల్ల తెలుగు భాషకు కలుగుతున్న అవకాశాలు, సవాళ్లపై అవగాహన కల్పించుట**
- **సాంకేతిక రంగంలో తెలుగు భాష వినియోగం, అభివృద్ధి అవకాశాలను గుర్తించుట**
- **తెలుగు భాష పట్ల విద్యార్థుల్లో ఆసక్తి, గౌరవ భావాలను పెంపొందించుట**
- **విద్యార్థుల పరిశోధనాత్మక ఆలోచన, సృజనాత్మక రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయుట.**

**వేదిక: III BA తరగతి గది**

**పాల్గొన్నవారు : 7**

**సమన్వయకర్తలు:**

1. **డా. డి. కనకమహాలక్ష్మి, తెలుగు అధ్యాపకులు**
2. **శ్రీమతి బి. యస్. యల్. పద్మశ్రీ, తెలుగు అధ్యాపకులు**
3. **శ్రీ ఆర్. సి. హెచ్. నాగేశ్వరరావు, ఆంగ్ల అధ్యాపకులు**

**బహుమతులు:**

**I బహుమతి: ప్రశంసా పత్రం + బహుమతి**

**II బహుమతి: ప్రశంసా పత్రం + బహుమతి**

# వక్తృత్వ పోటీ

**తేదీ: 22-08-2026**

అంశం: "సోషల్ మీడియా తెలుగు భాషకు వరమా? శాపమా?"

**లక్ష్యాలు** :

- సోషల్ మీడియా వల్ల తెలుగు భాషపై కలుగుతున్న సానుకూల, ప్రతికూల ప్రభావాలను అర్థం చేసుకోవడం
- తెలుగు భాషను సోషల్ మీడియాలో సరైన రీతిలో ఉపయోగించాల్సిన అవసరంపై అవగాహన కల్పించుట
- విద్యార్థుల్లో సమర్థమైన ప్రసంగ నైపుణ్యాలను అభివృద్ధి చేయుట
- తార్కికంగా ఆలోచించి, ఆత్మవిశ్వాసంతో తమ అభిప్రాయాలను వ్యక్తపరచగల సామర్థ్యాన్ని పెంపొందించుట

తేదీ: 22-08-2026

వేదిక: II BA తరగతి గది

పాల్గొన్నవారు : 5

**సమన్వయకర్తలు:**

1. డా. డి. కనకమహాలక్ష్మి, తెలుగు అధ్యాపకులు

2. శ్రీ యన్. విష్ణు వర్ధన్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు

3.శ్రీమతి బి. యస్. యల్. పద్మశ్రీ, తెలుగు అధ్యాపకులు

**బహుమతులు:**

**I బహుమతి: ప్రశంసా పత్రం + బహుమతి**

**II బహుమతి: ప్రశంసా పత్రం + బహుమతి**

## వ్యాస రచన పోటీ విజేతల వివరములు

ప్రథమ బహుమతి : **బి. హెచ్. సంజీవ, III బి. యస్సీ కంప్యూటర్ సైన్స్.**

ద్వితీయ బహుమతి : **ఎం. శిరీష, II బి. యస్సీ కంప్యూటర్ సైన్స్**

## వక్తృత్వ పోటీ విజేతల వివరములు

**ప్రథమ బహుమతి : బి. ప్రవల్లిక, II బి. యస్సీ, బోటనీ**

**ద్వితీయ బహుమతి : పి. మౌనిక, II బి. యస్సీ కంప్యూటర్ సైన్స్**

# REPORT




## అభ్యసన లక్ష్యాలు

- తెలుగు భాష ప్రాచీనత, విశిష్టత మరియు సాహిత్య వైభవంపై అవగాహన కల్పించడం.
- గిడుగు రామమూర్తి పంతులు చేసిన భాషా సేవను పరిచయం చేయడం.
- AI, సోషల్ మీడియా నేపథ్యంలో తెలుగు భాషకు ఉన్న అవకాశాలు, సవాళ్లను తెలియజేయడం.
- విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల గౌరవం, అభిమానం పెంపొందించడం.

## అభ్యసన ఫలితాలు

కార్యక్రమం అనంతరం విద్యార్థులు:

- తెలుగు భాష ప్రాచీనత, ప్రాధాన్యతను వివరించగలరు.
- ఆధునిక సాంకేతికతలో తెలుగు భాషకు ఉన్న అవకాశాలను గుర్తించగలరు.
- తెలుగు భాష పట్ల బాధ్యత, గౌరవ భావాలను పెంపొందించుకోగలరు.
- తమ అభిప్రాయాలను స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరచగలరు.

## శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర.),తణుకు

## తెలుగు విభాగం

## తెలుగు భాషా దినోత్సవం (29.08.2026)

సభా ప్రారంభం : మధ్యాహ్నం 02.30 గం.

వేదిక : కళాశాల సెమినార్ హాల్

సభాధ్యక్షులు : డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రధానాచార్యులు

స్వాగతం : డా.డి. కనక మహాలక్ష్మి, తెలుగు అధ్యాపకురాలు

దీప ప్రజ్వలన : డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రధానాచార్యులు

ప్రార్థనా గీతం : బి. ఏ. విద్యార్థినులు ( మా తెలుగు తల్లికి.....)

గిడుగు వేంకట రామమూర్తి గారి చిత్ర పటానికి పూలమాల సత్కారం :-

డా. కె. శ్రీనివాసరావు,కళాశాల ప్రధానాచార్యులు, అతిథులు, అధ్యాపక బృందం

సభాధ్యక్షుల ప్రసంగం :- డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రధానాచార్యులు

ముఖ్య అతిథి పరిచయం :- శ్రీమతి బి. ఎస్. యల్. పద్మశ్రీ, తెలుగు అధ్యాపకురాలు

ముఖ్య అతిథి ప్రసంగం :- డా. ఎస్. గోపాలయ్య, ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ డిగ్రీ తెలుగు సిలబస్ మరియు తెలుగు అధ్యాపకులు, డి. ఆర్. జి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడేపల్లిగూడెం

విశిష్ట అతిథి పరిచయం :- డా.డి. కనక మహాలక్ష్మి, తెలుగు అధ్యాపకురాలు

విశిష్ట అతిథి ప్రసంగం :- శ్రీ బంగార్రాజు కంఠ (అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ )

బహుమతి ప్రదానం :- డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రధానాచార్యులు

అతిథి సత్కారం :- డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపక బృందం

వందన సమర్పణ :- శ్రీమతి బి.ఎస్.ఎల్ పద్మశ్రీ, తెలుగు అధ్యాపకురాలు

💐💐💐 ధన్యవాదములు 💐💐💐

## ముఖ్య అతిథి డా. సుంకర గోపాలయ్య గారి పరిచయం

బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రముఖ కవి, విద్యావేత్త డా. సుంకర గోపాలయ్య గారు నెల్లూరు జిల్లాలో జన్మించి, పీహెచ్‌డీ పూర్తి చేసిన గోపాలయ్య గారు ప్రస్తుతం తాడేపల్లిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా సేవలందిస్తున్నారు.

గడచిన 15 ఏళ్లుగా సాహిత్య రంగంలో నిరంతరం కృషి చేస్తూ 'మా నాయిన పాట', 'నీటికుండలాంటి మనిషి' అనే కవితా సంపుటులను, 'వచన కవిత్వంలో స్మృతి' అనే పరిశోధనా గ్రంథాన్ని మనకు అందించారు. వీరి సాహిత్య సేవకు గానూ 'ఎక్స్‌రే ప్రధాన అవార్డు', 'రంజని కుందుర్తి పురస్కారం', 'యువపురస్కారం', 'స్వప్న పురస్కారం' వంటి ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు వీరిని వరించాయి.

కవిగానే కాకుండా విద్యా రంగంలో 9, 10 తరగతుల పాఠ్యపుస్తక సంపాదకుడిగా, ఆంధ్రప్రదేశ్ డిగ్రీ తెలుగు సిలబస్ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా వ్యవహరించి పాఠ్యప్రణాళిక రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా విద్యార్థుల్లో సాహిత్యాభిరుచిని పెంపొందిస్తూ వారిచేత కవితలు రాయించి 'నీటి పూల వాన', 'గోరువంకల గానం' వంటి కవితా సంకలనాలను వెలువరించారు.

## విశిష్ట అతిథి శ్రీ బంగార్రాజు కంఠ గారి పరిచయం

వృత్తి రీత్యా **ఎక్సైజ్ సూపరింటెండెంట్ (Excise Superintendent)** గా బాధ్యతలు నిర్వహిస్తూనే, ప్రవృత్తి రీత్యా నిబద్ధత కలిగిన ప్రజాకవిగా సమాజ శ్రేయస్సు కోసం అక్షర సాధన చేస్తున్నారు.

దుఃఖితుల, వంచితుల, పీడితుల పక్షాన నిలబడి... నిజాయితీ, ఆత్మగౌరవం, ధిక్కారంతో సామాజిక అంశాలను పదునైన కవిత్వంగా మలచడం ఆయన ప్రత్యేకత. దుఃఖం లేని భారతదేశం నిర్మాణమే లక్ష్యంగా, ప్రముఖ విమర్శకులు **రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గారు** పేర్కొన్నట్లు 'విమర్శనాత్మక వాస్తవికతను' తన అస్త్రంగా స్వీకరించారు.

ఇప్పటికే రెండు కవితా సంపుటాలు వెలువరించిన ఈయన, ఇప్పుడు '**దుఃఖం పండుతున్న నేల**' అనే తన మూడో కవితా సంపుటితో మన ముందుకు వచ్చారు.

ఆయన సాహిత్య సేవకు గానూ **రంజని-కుందుర్తి అవార్డు, గుర్రం జాషువా జాతీయ సాహిత్య పురస్కారం, గిడుగు రామమూర్తి పంతులు జాతీయ పురస్కారం, మల్లెతీగ, కవిసంధ్య, ఎ.పి. క్రైస్తవ సాహిత్య అకాడమీ** వంటి ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు వీరిని వరించాయి.

"అక్షరాల్లో అవతరించే కవే నిజమైన అవతార పురుషుడు" అని ప్రముఖ కవి **బి. ప్రసాదమూర్తి గారు** కొనియాడినట్లుగా... తన అక్షరాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న కవి శ్రీ బంగార్రాజు కంఠ గారు.

## కార్యక్రమమునందలి ముఖ్యాంశములు

**'దేశభాషలందు తెలుగు లెస్స' అని కొనియాడబడిన మన తెలుగు భాష, మధురమైన అక్షర సంపదతో అలరారే అమృతకావ్యం. భాష అనేది కేవలం ఒక భావప్రసార సాధనం మాత్రమే కాదు; మన సంస్కృతికి, మన సంప్రదాయాలకు, మన సాహిత్యానికి, మన భావోద్వేగాలకు ప్రతిరూపం.**

**అటువంటి తెలుగు భాష ప్రజలందరికీ మరింత సులభంగా, సహజంగా చేరాలనే ఉద్దేశంతో కృషి చేసిన మహనీయుడు** గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు. **ప్రజలు మాట్లాడే భాషలోనే విద్య, రచనలు**

**ఉండాలని ఆయన బలంగా ఉద్యమించారు. అందుకే ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయన జన్మదినమైన ఆగస్టు 29న మనం తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.**

**ఈ రోజున తెలుగు భాష గొప్పతనాన్ని గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా, మనం తెలుగును ప్రేమించాలి, గౌరవించాలి, సాధ్యమైనంత వరకు మన దైనందిన జీవితంలో చక్కగా ఉపయోగించాలి. ముఖ్యంగా విద్యార్థులు తెలుగు చదవడం, రాయడం, మాట్లాడడంలో ఆసక్తి చూపాలి.**

**ఈనాడు ప్రపంచీకరణ యుగంలో మనం ఎన్ని భాషలు నేర్చినా, ఆలోచన పుట్టేది మాత్రం మన మాతృభాషలోనే! అటువంటి అస్తిత్వాన్ని కోల్పోతే జాతికి నిలువునీడ ఉండదు. కాబట్టి డిజిటల్ యుగంలో సాంకేతికతకు తగినట్లుగా మన భాషను మలుచుకుంటూ, మన ప్రాచీన, ఆధునిక సాహిత్య ఘనతను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత** తెలుగును ఉపయోగించే ప్రతి ఒక్కరికీ వుంది. **మన భాషను మనం గౌరవించినప్పుడే అది మరింత బలంగా నిలుస్తుంది.**

ఎస్.సి.ఐ.ఎమ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)తణుకు నందు తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ **డా. కె. శ్రీనివాసరావు గారి** అధ్యక్షతన, తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ **డా. కె. శ్రీనివాసరావు గారు** మాట్లాడుతూ, తెలుగు భాష గొప్పదనాన్ని, సాహిత్య వైభవాన్ని కాపాడుకోవడంతో పాటు విద్యార్థులు మాతృభాషపై అభిమానం పెంపొందించుకోవాలని అన్నారు. తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమానికి **ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. సుంకర గోపాలయ్య గారు** మాట్లాడుతూ, తెలుగు **ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన భాష** అని, తెలుగు భాషలో ఉన్న విస్తృతమైన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. **మాతృభాషను బాగా నేర్చుకుంటే ఇతర భాషలను కూడా సులభంగా నేర్చుకునే సామర్థ్యం పెరుగుతుందని** వివరించారు. తెలుగు పదాలు అచ్చులతో ముగిసే ప్రత్యేకతను ప్రస్తావిస్తూ, తెలుగు భాషలోని ప్రత్యేక భాషా లక్షణాలను విద్యార్థులకు వివరించారు. **వచన కవిత్వం** గురించి కూడా వివరిస్తూ, ఆధునిక సాహిత్యంలో దాని ప్రాధాన్యతను వివరించారు.

ఈ సందర్భంగా **శ్రీ బంగార్రాజు కంఠ గారు** మాట్లాడుతూ, **వ్యావహారిక భాష** వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రజలు నిత్య జీవితంలో ఏ భాషలో మాట్లాడుతున్నారో అదే భాషలో **విద్య, వినియోగం కొనసాగితే ప్రజలకు మరింత సులభంగా చేరువవుతుందని** అన్నారు. వ్యవహారిక భాషను ప్రోత్సహించడం ద్వారా విద్య, పరిపాలన, సామాజిక వ్యవహారాలు మరింత సరళంగా మారతాయని పేర్కొన్నారు.

తెలుగు విభాగ **అధ్యాపకురాలు డా. బి. కనకమహాలక్ష్మి గారు** మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భాషను కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావించాలని విద్యార్థులకు సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు **వ్యాసరచన, వక్తృత్వ పోటీలు** నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు **బహుమతులు మరియు సర్టిఫికెట్లు** అందజేశారు. అనంతరం ముఖ్య అతిథి **డా. సుంకర గోపాలయ్య గారిని**, శ్రీ బంగార్రాజు కంఠ గారిని కళాశాల తరఫున ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి బి.ఎస్.ఎల్. పద్మశ్రీ, శ్రీమతి ఏ. మారుతీ దేవి చౌదరి, శ్రీ ఆర్. ఎస్. ఎం. భూపాల్, శ్రీమతి జి. ఇందిరా కుమారి, డా. ఆర్. అశోక్ కుమార్, డా. టి. సంధ్యారాణి, డా. సి. హెచ్. చైతన్య, శ్రీమతి పి చాముండేశ్వరి దేవి, డా. కె నాగభూషణ్ రెడ్డి, డా. కె. ఆనంద్ కుమార్, శ్రీ కె. జీవన్ బాబు, శ్రీ వి. శివ ప్రకాష్, డా. పి. సునీత తో పాటు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## Student Feedback



75

| క్ర.సం. | విద్యార్థి పేరు | గ్రూపు | అభిప్రాయము |
|---|---|---|---|
| 1 | B. Sri Malleswari | BA IInd year | Good |
| 2. | Sarala devi | BA IIIrd year (Political science) | very Good. |
| 3. | R. Rajeswari | B.A IInd year (Political science) | బాగుంది |
| 4. | P. lakshmi chandana | B.A IInd year (Political science) | బాగుంది. |
| 5. | B.H. Sanjeeva | BSc IIIrd year | Good |
| 6. | J. Sagara kumari | BSc IIIrd year | Good |
| 7. | Y. Karuna | BA IIIrd year | Good |
| 8. | K. Nagasai Divyasree | IIIrd BA (political science) | Excellent |
| 9. | P. Haripriya | IIIrd Bsc (Botany) | Excellent |
| 10 | M. madhu mai | 3rd BSc {Botany} | Nice |
| 11. | N. Santhi | IInd BSc [Botany] | Good |
| 12. | B. Jochika | IInd Bsc (Botany) | Excellent. |
| 13. | B. pravallika | IInd BSc (Botany) | Excellent |
| 14. | G. Siri | IInd BSc (Botany) | Nice |
| 15. | B. Harika | IInd Bsc (Botany) | Excellent |
| 16. | P. Mounika | IIIrd BSc (CS) | Good |
| 17. | A. Nagalakshmi | IInd BA (Eco) | good |
| 18. | U. Satya Sri | IInd BA (ECO) | Good. |
| 19. | G. Emily | IIIrd Bsc [Botany] | Nice |
| 20. | G. Keerthi | IIIrd BCA (Application) | Good |
| 21 | M. mahalakshmi | " | Nice |
| 22 | T. Anjali | " | Good. |
| 23 | T. sindhurani | IIIrd B.Sc Botany | very Good |
| 24. | M. Sumanjali | " | Good |
| 25. | K. Hima bindu | IInd B.S.C Botany | Good |
| 26 | M. Madhavi | " | Good |
| 27 | A. Geetha | " | Good |
| 28 | K. Saloni | IInd B.S.C Botany | very Good |
| 29 | P. Anitha | " | Very Good |
| 30 | G. Harika | IIIrd B.Sc (Computer Science) | Good |
| 31 | G. Bharathi | IIIrd Bsc (computer science) | good |



76

| | | | |
|---|---|---|---|
| 32. | Md Rukhaya | IIIrd Bsc Botany | Excellent. |
| 33 | B. Mamatha | IIIrd BSc CS | Good |
| 34. | G. prameela | IIIrd B.Sc [computer science] | Good |
| 35 | Ch. K.D.L. Bhavani | IInd BSc [C.S] | Good |
| 36. | Y. Rani | IIrd BSc (chemistry) | Good |
| 37. | V. Deepika | II B.S.C (Maths) | Good |
| 38. | Y. Ramani | IInd Bsc (Bot) | Excellent |
| 39. | Sk. Subhanibabu | IInd B.Com (C.A) | Very Good. |
| 40. | A. Raghu Ram | IInd B.com (C.A) | very Good |
| 41. | K.D.S.V. Gopal | IIIrd B.SC (CS) | Good |
| 42. | R. Siva Kesava Jamindar | IInd B.S.c (CS) | Excellent. |
| 43. | A. Anand Kumar. | IInd B.Sc Botany | Nice |
| 44. | S. Charan Durga kishore | IInd B.Sc (CS) | wow |
| 45. | N. Avinash | IInd B.A. Economics | good |
| 46. | K. Jayavardhan | IInd B.A Economics | very good |
| 47 | V. mahesh | IInd B.A Economics | Good |
| 48. | I. Ravikiran | IIND BCA | Inspiration |
| 49. | R. Mahesh | IIIrd BA | good |
| 50. | N. Rama sundar | IInd BA | very Good |
| 51) | ch. venkata kishore | IIIrd BA. | Nice. |
| 52) | ch. Prakash | IIIrd BA | Good |
| 53) | T. charan | III BA (political science) | very good |



శ్రీ గిడుగు వెంకట రామమూర్తి గారికి నివాళులు అర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డా. కె.శ్రీనివాసరావు గారు




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యఅతిథి డా. సుంకర గోపాలయ్య గారు




కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న విశిష్ట అతిథి శ్రీ బంగార్రాజు కంఠ గారు




వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న

కళాశాల ప్రిన్సిపల్ గారు, అతిథులు మరియు కళాశాల తెలుగు అధ్యాపకులు




ముఖ్య, విశిష్ట అతిథులుగా విచ్చేసిన వారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డా.కె.శ్రీనివాసరావు గారు మరియు కళాశాల అధ్యాపక సిబ్బంది




తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు మరియు కళాశాల విద్యార్థులు







_తెలుగు భాషా దినోత్సవం లో భాగంగా  వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్న కళాశాల తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి బిఎస్ఎస్ఎల్ పద్మశ్రీ, డా. డి. కనకమహాలక్ష్మి మరియు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు శ్రీ  ఎస్. విష్ణువర్ధన్

## సర్టిఫికెట్స్



S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh. AISHE CODE-C-24205

ధ్రువీకరణ పత్రం

తెలుగు భాషా దినోత్సవం

డా.ఎస్. గోపాలయ్య, తెలుగు అధ్యాపకులు, డి. ఆర్. జి. ప్రభుత్వం డిగ్రీ కళాశాల, తాడేపల్లిగూడెం వారు శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర.), తణుకు, తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం (29.08.2026)నందు పాల్గొని అతిథి ఉపన్యాసం ఇచ్చినందుకు అందజేస్తున్న ప్రశంసా పత్రం.

డా. డి. కనకమహాలక్ష్మి, తెలుగు శాఖాధిపతి | 29 ఆగష్టు, 2026 | డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రాచార్యులు



S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh. AISHE CODE-C-24205

ధ్రువీకరణ పత్రం

తెలుగు భాషా దినోత్సవం

శ్రీ బంగార్రాజు కంఠ, అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ వారు శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర.), తణుకు, తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం (29.08.2026)నందు పాల్గొని అతిథి ఉపన్యాసం ఇచ్చినందుకు అందజేస్తున్న ప్రశంసా పత్రం.

డా. డి. కనకమహాలక్ష్మి, తెలుగు శాఖాధిపతి | 29 ఆగష్టు, 2026 | డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రాచార్యులు



S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh. AISHE CODE-C-24205

ధ్రువీకరణ పత్రం

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా
వక్తృత్వ పోటీ

కుమారి బి. ప్రవల్లిక, II బి. యస్సి., బోటనీ విద్యార్థిని 29-08-2026 వ తేదీన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర.), తణుకు వారు నిర్వహించిన వక్తృత్వ పోటీలో పాల్గొని, ప్రథమ బహుమతి గెలుచుకున్నందుకు అందజేస్తున్న ప్రశంసా పత్రం

డా. డి. కనకమహాలక్ష్మి, తెలుగు శాఖాధిపతి | 29 ఆగష్టు, 2026 | డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రాచార్యులు



S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh. AISHE CODE-C-24205

ధ్రువీకరణ పత్రం

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా
వక్తృత్వ పోటీ

కుమారి పి. మౌనిక, III బి. యస్సి, కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని 29-08-2026 వ తేదీన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర.), తణుకు వారు నిర్వహించిన వక్తృత్వ పోటీలో పాల్గొని, ద్వితీయ బహుమతి గెలుచుకున్నందుకు అందజేస్తున్న ప్రశంసా పత్రం

డా. డి. కనకమహాలక్ష్మి, తెలుగు శాఖాధిపతి | 29 ఆగష్టు, 2026 | డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రాచార్యులు



S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh. AISHE CODE-C-24205

ధ్రువీకరణ పత్రం

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా
వ్యాస రచన పోటీ

కుమారి బి. హెచ్. సంజీవ, III బి. యస్సి, కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని 29-08-2026 వ తేదీన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర.), తణుకు వారు నిర్వహించిన వ్యాస రచన పోటీలో పాల్గొని, ప్రథమ బహుమతి గెలుచుకున్నందుకు అందజేస్తున్న ప్రశంసా పత్రం

డా. డి. కనకమహాలక్ష్మి, తెలుగు శాఖాధిపతి | 29 ఆగష్టు, 2026 | డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రాచార్యులు



S.C.I.M. GOVT. COLLEGE
AUTONOMOUS
Accredited by NAAC 'A' Grade with CGPA 3.18
Tanuku, West Godavari, Andhra Pradesh. AISHE CODE-C-24205

ధ్రువీకరణ పత్రం

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా
వ్యాస రచన పోటీ

కుమారి ఎం.శిరీష, II బి. యస్సి, కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని 29-08-2026 వ తేదీన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల (స్వ. ప్ర.), తణుకు వారు నిర్వహించిన వ్యాస రచన పోటీలో పాల్గొని, ద్వితీయ బహుమతి గెలుచుకున్నందుకు అందజేస్తున్న ప్రశంసా పత్రం

డా. డి. కనకమహాలక్ష్మి, తెలుగు శాఖాధిపతి | 29 ఆగష్టు, 2026 | డా. కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రాచార్యులు

## పేపర్ క్లిప్పింగ్స్

ఈనాడు
epaper.eenadu.net

చారు. ● ఎస్సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా కె.శ్రీనివాసరావు కళాశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

Date : 30/08/2026 EditionName : ANDHRA PRADESH ( WEST GODAVARI ) PageNo : 05

సాక్షి

ప్రిన్సిపాల్ సంధ్య, పురబీ త్రిపాఠి, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. శ్రీచిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

30/08/2026 | Tadepalligudem | Page : 9
Source : https://epaper.sakshi.com/